## 7న బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



శాలిగౌరారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

శాలిగౌరారం, ఫిబ్రవరి 4: భువనగిరి పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 7న నిర్వ హించనున్న బీఆర్ఎస్ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలా ధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కు మార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

మండలంలోని బీఆర్ఎస్ నాయకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, గుజిలాల్ శేఖర్‌బాబు, పాక రాములు, చెలకాని కొమరయ్య, పాక యాదయ్య, చివుట సైదులు, మహేశ్వరం వెంకన్న, బస్వ రాజు, కంది మహేశ్ పాల్గొన్నారు.

## 'ప్రభుత్వం కనీస వేతనం కల్పించాలి'



మెప్మా సమావేశంలో మాట్లాడుతున్న జాజుల చంద్రకళ

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 4 : ప్రభుత్వం మెప్మా ఆర్పీల సమస్యలను గుర్తించి పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని మెప్మా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు జాజుల చంద్ర కళ కోరారు. స్థానికంగా మెప్మా ఆర్పీల సమా వేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ భాగస్వాములమవుతున్నప్పటికీ చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేని స్థితిలో రాష్ట్రంలోని ఆర్పీ ఇబ్బందులకు గుర వుతున్నామని అన్నారు. జీఓ నంబర్.164 ప్రకారంగా గౌరవ వేతనం వీ.ఎల్.ఆర్ నుండి కాకుండా ప్రభుత్వ పరంగా చెల్లించాలని కోరారు.

ఉద్యోగభద్రత కల్పించి, సమయపాలన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావే శంలో రజిత, సరిత, పద్మ, లక్ష్మీప్రసన్న, నాగ లక్ష్మి, మైత్రి, నాగమణి, కళావతి, లీలా, విజయ, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, సుధ, పుష్పలత, సౌజన్య, సుజిత, రజని పాల్గొన్నారు.

## 'కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'



నకిరేకల్‌లోకరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

నకిరేకల్, ఫిబ్రవరి 4: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలనని బీజేపీ భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు పిలుపు నిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం కార్యక్రమానికి సంబంధించిన విజన్ భువ నగిరి కరపత్రాలను పార్టీ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెట్ ఎన్నికల నేపథ్యంలో నకిరేకల్ సువర్ణగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మండల వెంకన్న, గుడుగుంట్ల సాయన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీను, గర్రె మురళి పాల్గొన్నారు.

**PUBLIC CAUTION NOTICE**

My clients Smt. Angoth Dhanamma, W/o. Late Krishna Rao and Angoth Saidaiah, S/o. Late Krishna Rao filed M.V.O.P.No.748/2014 on the file of the Court of the Motor Accident Claims Tribunal-cum-V Additional District Judge at Kothagudem against the owner of the vehicle by name Depa Narsi Reddy, S/o. Krishna Reddy and the Oriental Insurance Company Ltd., Suryapet, Rep. by its Local Branch Manager, Khammam seeking compensation of amount, as the deceased Late Angoth Krishna Rao died in the Motor Accident Occurred on 19.6.2014. The Hon'ble Tribunal by Judgement and Decree dated 17.9.2018 allowed in part by granting compensation on the owner of the vehicle i.e. the 1st Respondent by name Depa Narsi Reddy and by exonerating the Insurance Company i.e. Respondent No.2 from his liability. Aggrieved by the said Judgement and Decree, my clients preferred an Appeal in MACMA No.289/2019 before the Hon'ble High Court of Telangana. The Hon'ble High Court by an Order, dt.15.4.2019 admitted the MACMA and ordered to take out personal notices to the Respondents 1 & 2. Accordingly the Personal Notices were sent. The Notice to the Respondent No.1 was not served. Hence we filed I.A.No.1/2023 in MACMA No.289/2019 praying the Hon'ble High Court to permit the Petitioners to take out notice to the Respondent No.1 by way of substitute service by publication in Telugu Daily Newspaper in Nalgonda District Edition, pending disposal of MACMA No.289/2019. On 11.1.2024 the Hon'ble High Court of Telangana ordered notice on Respondent No.1 by way of publication in Namasthe Telangana Telugu Daily News Paper in Nalgonda District Edition for his appearance. Hence the matter is posted on 8.2.2024.

**Sd/- Karri Murali Krishna,** Advocate
#11-4-636/C&D, Saifabad, A.C.Guards, Opp: Income Tax Tower, Near DCP Office, Hyderabad-04,T.S.
Cell: 9440025537

## 'కాలుష్యం నుంచి గూడూరును కాపాడాలి'

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 4 : మండలంలోని గూడూరు గ్రామానికి కాలుష్యం నుంచి కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి రవి నాయక్ డిమాండ్ చేశారు. మండల పరిషత్ ప్రాంగణంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిర్యాల గూడ మున్సిపాల్టీ సేకరించిన చెత్తను గూడూరు శివారులో డంపింగ్ చేసి తగులుపెట్టడం వల్ల పొగ, విషవా యువులు వ్యాపించి గ్రామస్తులు తీవ్ర అనారోగ్యానికి గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గూడూరు పక్కనే ఉన్న కిష్టాపురం గ్రామ ప్రజల పరిస్థితి ఇలాగే ఉంటుందని అన్నారు. ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు , కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు స్పదించక పోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఇప్పటికైన డంపింగ్ యార్డును ఎత్తి వేసి గ్రామస్తుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**వధువు కావలెను**
కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35, M.Sc., M.Ed., D.Ed ప్రైవేటు లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 36 లక్షలు, నల్లగొండ. సెల్:9121325068.
NLG-

**CHANGE OF NAME**
★I, AITAGANI JANAIAH S/o. MADARAIAH, R/o. 1-66/1 Bodrai Bazar, Durajpalli, Suryapet Dist. 508213, TS, change my name as AITHAGANI JANAIAH.
NLG_NT-11523

**WANTED**
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |

# ప్రజలంతా ఆరోగ్యంపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

త్రిపురారం, ఫిబ్రవరి 4: ప్రజలంతా ఆరో గ్యంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మిర్యాల గూడ రివర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలం లోని పెద్దదేవులపల్లిలో ఆదివారం నిర్వహిం చిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే నూటికి 90శాతం జబ్బుల నుంచి బయటపడవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అంబటి రాము, నాయకులు ముడి మళ్ల బచ్చిరెడ్డి, భాస్కర్, గుండెబోయిన కోటే శ్‌యాదవ్, గ్రామ పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

**మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ**

త్రిపురారం : మండలంలోని పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన సింగం రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ఆదివారం రామయ్య చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు ధనావత్ భాస్కర్ నాయక్, అంబటి రాము, సింగం వెంకన్న, గుండెబోయిన నగేశ్, కూరపాటి సైదులు, సోమయ్య ఉన్నారు

## విద్యుదాఘాతంతో రైతు మృతి



మల్లయ్య (ఫైల్)

శాలిగౌరారం, ఫిబ్రవరి 4 : మండలంలోని జాలోని గూడెం శివారులో ఆదివారం విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. ఘటనకు సంబంధించి ఎస్ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం..శాలిగౌరారం గ్రామానికి చెందిన జోగు మల్లయ్య(48)ఆదివారం ఉదయం గ్రామ శివారులోని పొలం వద్దకు వెళ్లాడు. మోటర్ నీళ్లు పోయ కపోవడంతో అక్కడ సర్వీస్ వైర్‌ను పరిశీలి స్తుండగా ప్రమాదవశాత్తు తేలిన వైర్ చేతికి తాకడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికగొర్రెల కాపరులు విఘత జీవిగా పడి ఉన్న మల్లయ్యను చూసి కుటుంబ సభ్యు లకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మల్లయ్య కుమారుడు అరవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరే కల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతునిది కుటుంబం కావడంతో ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని పలు వురు కోరుతున్నారు.

**గ్రామంలో విషాదం**

మృతుడు మల్లయ్య ఆయన కుమారుడు అరవింద్ ఇద్దరు శివ మాలధారణ ధరించి గ్రామ శివాలయంలో నిత్యం పూజలు చేస్తున్నారు. ఈక్రమంలో ఆదివారం ఉదయం కూడా పూజల అనం తరం మల్లయ్య పొలం వద్దకు వెళ్లి మోటర్ పెట్టి వస్తానని చెప్పి వెళ్లి విఘత జీవిగా పడి ఉండడంతో తోటి స్వాములు, గ్రామస్తులు జీర్ణించులేక పోతున్నారు. ఆయన భార్య, కుమార్తె ఎడుస్తున్న తీరు పలువురిని కంట తడి పెట్టించింది.

### ఆర్టీసీ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 4: ఆర్టీసీ కార్మి కులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో గౌరవాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షుడు నర్సింహ కోరారు. జిల్లా కేంద్రంలోని బస్టాం డ్‌లో టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరే షన్ ముద్రించిన బుక్‌లెట్‌ను ఆదివారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత నెల ఆర్టీసీ అభివృద్ధి ప్రజల సౌకర్యాలు కార్మిక సంక్షేమం వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలతో సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆ సదస్సులో వచ్చిన అభిప్రాయా లను ప్రభుత్వం చేపటాల్సిన అంశాలను బుక్ లెట్ ముద్రించి కార్మికులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా పరి గణించి నిధులు కేటాయించాలన్నారు. మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ కోల్పోతున్న ఆ దా యాన్ని ప్రభుత్వం చెల్లించాలన్నారు. కార్యక్ర మంలో ప్రచార కార్యదర్శి శ్యాంసుందర్, నర్సిం హయ్య, రాములు, శివ లీల్డ ఉన్నారు.

### నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జయప్రదం చేయాలి

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 4: మిర్యాలగూడ నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం బీఆ ర్ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాం త్‌రెడ్డి హాజరుకానున్నట్లు వివరించారు.

### మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 3 : కనగల్ మండల కేంద్రంలోని బుడమర్లపల్లి గ్రామ పంచాయతీ పరి ధిలో ఉన్న అక్కినేని వెంకటేశ్వరరావు మెమోరియల్ మోడల్‌స్కూల్‌లో 2024–25 సంవత్సరానికి ప్రవే శానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మమత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అసక్తి గల విద్యార్థులు సోమవారం నుంచి ఈనెల 22వ రకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. మీ సేవా సెంటర్‌లో పరీక్ష ఫీజు చెల్లించి బోనఫైడ్, ఫొటో, ఆధార్‌కార్డు నంబరుతో WWW. telagnganams.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

చిట్యాల, ఫిబ్రవరి 4 :మండలంలోని పెద్దకాపర్తి శివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ నవీన్ తెలిపిన వివరాల ప్రకారం..కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన గూడపూరి ప్రశాంత్(28) ద్విచక్ర వాహనంపై ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు వెళ్తున్నాడు.ఈ క్రమంలో పెద్దకాపర్తి శివారులో బైక్‌పై డీసీఎం వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ వివరించారు.

### మెకానిక్ సినిమా యూనిట్ సందడి

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 4 : నల్లగొండ పట్టణంలో ఆదివారం మెకానిక్ చిత్రం యూనిట్ సందడి చేసింది. తిరుమల థియేటర్‌లో మెకానిక్ చిత్రం ప్రదర్శిస్తుడడంతో హీరో నల్లగొండ జిల్లా అమ్మనగో లుకు చెందిన మణిసాయితేజ సినిమాను తిలకిం చారు. ఈ సందర్భంగా ప్రేక్షకులు ఆయనను అభి నందించారు. హీరో మణిసాయితేజ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 90 థియేటర్లలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు. మణిసాయి దర్శకత్వంలో ప్రొడ్యూసర్ ఉపేందర్ నాగమన్నయ్య, శ్రీధర్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ సినిమా విజయవంతంగా నడు స్తుందన్నారు. ప్రేక్షకులు సినిమాను ఆదరించి ప్రోత్స హించాలన్నారు.



హీరోకు స్వాగతం పలుకుతున్న థియేటర్ యాజమాన్య

### కృష్ణా నీటిపై కేంద్రం పెత్తనాన్ని విరమించుకోవాలి : సీపీఐ



సమావేశంలో మాట్లాడుతున్న శ్రవణ్

చిట్యాల, ఫిబ్రవరి 4 : కృష్ణా నది నీటి పంపకాలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కు మార్ డిమాండ్ చేశారు. చిట్యాలలో ఆది వారం జరిగిన ఆ పార్టీ పట్టణ శాఖ సమా వేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభ జన సమయంలో శ్రీశైలం, నాగార్జున సాగర్ నీటి కేటాయింపులపై ఇచ్చిన హామీ లను అమలు చేయకుండా రాష్ట్రాలపై కర్ర పెత్తనం చేయడానికి కేంద్రం నీటి పంపి ణీని తన ఆధీనంలోకి తీసుకుంటుందని ఆయన ఆరోపించారు. కృష్ణా నీటి పంప కాలపై అధికారం కేంద్రం తీసుకుంటే నల్ల గొండ జిల్లాకు తీరని అన్యాయం జరుగు తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధా నాలకు నిరసనగా ఈ నెల 16న నిర్వహిం చనున్న సమ్మెలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్, పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, బొలుగూరి లింగయ్య, దేశగాని బాలరాజు, మేకల భిక్షం, గడగండి రామ లింగయ్యపాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

- తుమ్మల వీరారెడ్డి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 : కేంద్రంలోని మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రక టిద్దామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నార్కట్‌పల్లిలో జరిగిన చిట్యాల, నార్కట్ పల్లి సీఐటీయూ అసంఘటిత రంగాల కార్మికుల సమావేశంలో ఆయన మాట్లా డారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని బీజేపీ ప్రభుత్వ మెడలు వంచాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ జిల్లా నాయకులు జిట్ట నగేశ్ అధ్యక్షతన కార్యక్రమంలో చింతపల్లి బయ్యన్న, రాచకొండ శ్యాంసుందర్, ఎస్కే నన్నెసాహెబ్, సింగారపు లక్ష్మి, చింత సంగీత, గోపాల్, స్వామి, నర్సింహులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం



నిడమనూరు : కొండల్‌కు చెక్కు అందజేస్తున్న సంఘం నాయకులు

నిడమనూరు, ఫిబ్రవరి 4 : మండల కేంద్రానికి చెందిన నేలపట్ల ఏడుకొండల్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయా లయ్యాయి. దాంతో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏడు కొండ ల్‌కు వైద్య ఖర్చులకోసం రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. దాతల వద్ద నుంచి రూ. 1.80 లక్షలు, నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.20 వేలు మొత్తం రూ.2 లక్షల చెక్కును ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంపటి పుల్లయ్య, అంజయ్య, శ్రీను, వెంపటి ప్రతాప్, సతీశ్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, శేఖర్, నర్సింహ న్నారు.

**స్నేహితుడి కుటుంబానికి..**

గుర్రంపోడ్ : మండలంలోని లక్ష్మీదేవి గూడేనికి చెందిన అంతటి మంజుల భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దాంతో ఆమెతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొప్పోల్‌లో 2003–04 బ్యాచ్ స్నేహితులు ఆమెను పరామ ర్శించి రూ. 25 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, వెంకన్న, కృష్ణ, రవి,వి.శంకర్,వెంకటే శ్వర్లు,ఎ. శంకర్, సాయి రెడ్డి,ఎం. శంకర్, రేణుక, అలివేలు పాల్గొన్నారు.

## షేక్ గౌస్ కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

హాలియా, ఫిబ్రవరి 4 : మండలంలోని చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకుడు షేక్ గౌస్ సతీమణి సహేల బేగం అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెంది నది. ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఆదివారం చల్మారెడ్డిగూడెం గ్రామానికి వెళ్లి సహేలాబేగం మృతదేహానికి నివాళులర్పించారు. గౌస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్య క్రమంలో ఆయన వెంట తిరుమలగిరి సాగర్ ఎంపీపీ అంగోతు భగవాన్‌నాయక్, అను ముల ఎంపీపీ సలహాదారుడు ఆవుల పురు షోత్తం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రావుల చిన భిక్షం తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 4 : పట్టణంలోని బంగారుగడ్డ 29వ వార్డుకు చెందిన హమీద బేగం అనారోగ్యంతో ఆదివారం మృతిచెం దింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మె ల్యే నల్లమోతు భాస్కర్‌రావు బంగారుగడ్డకు చేరుకొని హమీదాబేగం మృతదేహాన్ని సంద ర్శించి నివాళులర్పించారు. అనంతరం కు టుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట కౌన్సిలర్ ఇలి యాస్, మాజీ కౌన్సిలర్ మాజీద్, మస్తాన్, బాలేషహీద్, పోగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తుల ధర్నా



కొట్టాలలో రాజు ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న వెంకటేశ్ కుటుంబ సభ్యులు, రాంరెడ్డిపల్లి గ్రామస్తులు

మర్రిగూడ, ఫిబ్రవరి 4 :మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామ శివారులో జనవరి 24న రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల వెంకటేశ్(33), ఇదే మండలం చెందిన కొట్టాల గ్రామానికి బుర్ర రాజు బైక్‌లు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో వెంకటేశ్‌కు తీవ్ర గాయాలు కావ డంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అంది స్తుండగా ఆదివారం మృతి చెందాడు. దాంతో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వెంకటేశ్ కుటుంబ సభ్యులు, రాంరెడ్డిపల్లి గ్రామస్తులతో కలిసి కొట్టాలలోని రాజు ఇంటి దగ్గర ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు మృతదేహంతో ధర్నా కొనసాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న మర్రిగూడ, గట్టుప్పల మండలాలకు చెందిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. న్యాయం జరిగే విధంగా చూస్తామని మృతదే హాన్ని నిందితుడి ఇంటికితరలించాలని గ్రామ స్తులు, కుటుంబ సభ్యులకు పోలీసులు నచ్చ చెప్పారు. అయినా న్యాయం చేసే వరకు మృతదేహాన్ని ఇంటి ముందు నుంచి కదిలిం చేది లేదని తేల్చి చెప్పారు. ప్రమాదానికి కార కుడైన రాజు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పరారీలో ఉన్నారు. కాగా మృతుడికి కుమారుడు (10) , కుమార్తె, వృద్ధ తల్లిదం డ్రులు ఉన్నారు.

## రైస్‌మిల్ లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడటౌన్, ఫిబ్రవరి 4 : రైస్‌మిల్ లారీ డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలను పరిష్కరించా లని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాల యంలో ఆదివారం జరిగిన మిర్యాలగూడ రైస్ మిల్ లారీ డ్రైవర్స్,క్లీనర్స్ వర్కర్స్ యూని యన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైవర్లు క్లీనర్లకు కనీస వేతనం అమలుచేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. పీఎఫ్,ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, యూనియన్ అధ్యక్షుడు కోమళ్ల నర్సింహ, ప్రధానకార్యదర్శి దోరెపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బాబురావు, చిట్టిమళ్ల సైదులు, సహాయకార్యదర్శులు ఎస్కే లతీఫ్, జమ్ముల హన్మంతరావు, కోశాధికారి రేమల్ల సత్యనారాయణ, చింతల చెరువు వెంక టేశ్, కుంచంరాజు, వెంకటేశ్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం

చిట్యాల, ఫిబ్రవరి 4 : చిట్యాల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల 1988–89 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆది వారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 80 మంది విద్యార్థులు ఒకరికొకరు ఆత్మీయంగా పలుకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో సంబు రాలు చేసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆటలలో గెలుపొం దిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం తమ బ్యాచ్‌కు చెందిన విద్యా ర్థులు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే ఆదుకో వాలని తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరుమర్తి యాదయ్య, పల్లె వెంకన్న, గంజి వెంకటేశం, దశరథరెడ్డి, మధు, ఏళ్ల వెంకన్న, రమాకాంతు, నరేందర్ రెడ్డి, దాడి అరుణ, వరలక్ష్మి, జడల మల్లేశం, ఏళ్ల మల్లేశం,శశిధర్ పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు

## చెత్తకుప్పలో హరితహారం మొక్కలు



హిల్‌కాలనీలోని సెయింట్ జోసఫ్ పాఠశాల పక్కన ఉన్న చెత్త కుప్పలో పడేసిన హరితహారం మొక్కలు

నందికొండ, ఫిబ్రవరి 4 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ష్టాత్మకంగా చేపట్టింది. మొక్కలు పెంచి పచ్చ దనాన్ని పెంచింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ప్రజలు పేర్కొంటున్నారు. నందికొండ హిల్‌కాలనీలోని సెయింట్ జోసఫ్ పాఠశాల సమీపంలో ఉన్న రహదారి పక్కన చెత్తకు ప్పలో హరిత హారం మొక్కలు పడేసి ఉన్నాయి. సుమారు 500లకు పైగా మొక్కలు ఉండగా ఇందులో కొన్ని ఎండిపోయి, మరి కొన్ని బతికి ఉన్నాయి. రూ. వేలు ప్రజా ధనం వెచ్చించి పెంచుతున్న మొక్కలను చెత్త కుప్పలో పడేయడంపై అధికారులపై స్థాని కులు మండి పడుతున్నారు.

ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వీరా రెడ్డిని వివరణ కోరగా తమ మున్సిపాలిటీకి సంబంధించిన మొక్కలు కావన్నారు. చెత్తలో పడేసిన మొక్కలపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.